
**కథ**

# కొత్త గౌను



పరిమళకు ఆరోజు శలవు కావటంతో మధ్యాహ్నం నిద్ర లేచి టీ తాగి ఎలా అయినా సరే ఈ రోజు బీరువాలోని బట్టలన్నీ అమరికగా ఉంచాలి. పిల్లలు బట్టలు తీసుకునేటప్పుడు అన్నీ చిందర వందర చేస్తున్నారు. అని అనుకుంటూ పిల్లల బట్టలున్న బీరువా తీసింది.

మగపిల్లలిద్దరివీ తీసి స్కూలుకు వెళ్ళేవి విడిగా పెట్టి, పార్టీలకూ బయటకు వెళ్ళటానికీ వేసుకునే బట్టలు తీసి హేంగర్లకు తగిలించి, నైట్ డ్రెస్‌లు కింద అరలో పెట్టింది.

## చింతపెంట కమల

పై అరలో హేంగర్స్‌కి ఉన్న గౌనలన్నీ తీసి వాసన చూసి దులిపి సరిగా సర్దింది. ఒకే కాన్పులో మొదటి సారి మగపిల్లలు కవలలు పుట్టారు. ఆ పిల్లలిద్దర్నీ పెంచటానికి తను పడుతున్న అవస్థలు చూసి, ఇంక పిల్లలు చాలు ఆపరేషను చేయించుకో అని చెప్పారు, భర్తా తన హితులూను,

''ఒక పాప బాబు ఉంటే నేను మీరు చెప్పిట్లే చేయించుకునేదాన్ని. అలా జరగలేదు కదా..! నాకు ఆడపిల్ల అంటే చాలా ఇష్టం. వాళ్ళతోనే మన ముద్దు ముచ్చట్లు ఎక్కువగా తీరుతాయి. మనది పై చెయ్యిగా ఉండి కన్యాదానం చేసి ఆ ఫలితాన్ని కూడా పొందవచ్చు. ఆడపిల్ల నట్టింట్లో నడయాడుతుంటే లక్ష్మీదేవి మన ఇంట్లోనే

ఉందా అని అనిపిస్తుంది నాకు" - అని చెప్పి రెండవ కాన్పులో అపరంజి బొమ్మలాంటి అమ్మాయిని కని, ఆనందం ఉరకలేస్తుంటే అరచేతిలో మాణిక్యంలా అల్లారు ముద్దుగా పెంచసాగింది.

వయసు వ్యత్యాసం ఉండటంతో అన్నలిద్దరూ కూడా చెల్లెల్ని చాలా ముద్దుగా చూసుకునేవారు. పిల్లలు ముగ్గుర్నీ ఒకే పద్ధతిలో పెంచుతున్న పాపకి మటుకు నగలూ పట్టులంగాలూ గౌన్లు చూసిన వల్లా కొని అలంకారంలో ఉన్న పాపనిచూసుకుని మురిసిపోయేది. అన్నలిద్దరూ కూడా "కొత్తబట్టల్లో చెల్లి చాలా అందంగా ఉందంటూ" దాన్ని చూసి మురిసిపోయేవారు.

పాపకి కొంత జ్ఞానం వచ్చాక పట్టు లంగాలూ, సిల్కు డ్రెస్‌లూ బాగోలేవు అనీ తనకి కాటన్ గౌను కావాలని అడిగేది" ఇవి చాలా ఖరీదు పెట్టి కొన్నాను, అన్నయ్యలకి కూడా ఇంత మంచి బట్టలు కొనలేదు. ఇవి ఎందుకు వద్దంటున్నావు"? అని అడిగింది తను పాపను బుజ్జగిస్తూ.

"నీకు తెలియదమ్మా....! ఈ గౌన్లు చూడు ఎంత మంచి వాసన వేస్తున్నాయో...." అంటు వాటిని ముక్కు దగ్గర పెట్టింది.

అవి వాసన చూస్తే నిజమే అనిపించింది. ఆ రోజుల్లో నూలు వస్త్రాలు కొత్తవి మంచి వాసన వస్తూ ఉండేవి. అదొక కమ్మటి వాసన, ఆ రోజుల్లో చాకలి బట్టలు సోడా, మంచి సున్నం వేసి, పొయ్యి మీద బానలో బట్టలు వేసి బాగా ఆరేసి తెచ్చేవాడు. ఆ బట్టలు మూట విప్పుతుంటే ఇల్లంతా మంచి వాసన వచ్చేది. అలాగే కొత్త బట్టలు కూడా రెండుసార్లు తడిపినా కాని వాసన తగ్గేది కాదు.

నూలుతో వచ్చిన బట్టలు కూడా చాలా రకాల డిజైన్లతో అందమైన గౌన్లు వస్తే అవే కొనటంమొదలు పెట్టింది తను వాటిని చూసుకుని మురిసిపోతూ తడపకుండా రెండు మూడు సార్లున్నాతొడుక్కునేది.

ఆయన ఇంటికి రాగానే "నాన్నా కొత్త గౌను తొడుక్కున్నాను చూడు" అంటూ ఆయన ముక్కు దగ్గర పెట్టి వాసన చూడమనేది.

ఆయన ఆ వాసన చూసి "చాలా బాగుందే, ఎంత మంచి వాసనో... నా చిన్నారి కొత్త గౌనులో చాలా మెరిసిపోతుంది. రోజూ ఒక కొత్త గౌను కొనమని అమ్మకు చెపుతానులే" అంటూ దాన్ని ఎత్తుకుని ముద్దులాడేవారు. 'సరేలెండి గౌన్లు కాబట్టి తక్కువ ధరలో వస్తున్నాయి, చీరలు కట్టే వయసు వస్తే రోజుకో కొత్త చీరేం కోనగలం? దీన్నో పెద్ద బట్టలషాపు ఉన్న యాజమానికిచ్చి వివాహం చేస్తే అతనయినా కాని భరించగలడో లేదో" అంది నవ్వుతూ.

కొత్త గౌను తొడుక్కున్న రోజున అందరి ఇళ్ళకూ వెళ్ళి చూపించేది. మొహమాటం లేకుండా అందర్నీ నవ్వుతూ పలకరించేది. తనకు హిందీ రాకున్నా, వాళ్ళింటి వెళ్ళి చిన్న చిన్న హిందీ మాటలు నేర్చుకువచ్చేది.


ఒక రోజు పక్కింటావిడ వచ్చి "మా వారు పిల్లల్ని ఒక్క రోజు కూడా ఎత్తుకునే వారు కాదు. చాలా బిజీగా ఉండేవారు. అటువంటి మనిషి, మీ అమ్మాయి వెళ్ళి అంకుల్ అంటూ దగ్గరకెళితే చాలు తన పని మరచిపోయి ఎత్తుకు ముద్దు లాడతారు. మీ అమ్మాయి కూడా ఎత్తుకునే వరకు వదలదు. ఇద్దరం ముద్దు చెయ్యాల్సిందే, మా పిల్లల మాటెలా ఉన్నా మీ పాప కబుర్లతో మాకు పిల్లల ముచ్చట తీరుతోంది. మళ్ళీ ఏం ఇచ్చినా పుచ్చుకోకుండా తుర్రున పారిపోతుంది" అంది నవ్వుతూ.


కాలనీలో పెద్దవాళ్ళూ పిల్లలూ అందరూ దీనిఫ్రెండ్స్ స్కూల్లో టీచర్లు కూడా చురుకైన అమ్మాయి అని దీనినే ఎక్కువ ఇష్టంగా చూసేవారు.

"చెల్లి అయితే స్కూలు నుండి రాగానే ఆటలకెళ్ళిపోతుంది. దాన్ని చదువుకోమని అడగవు, మమ్మల్నయితే హోంవర్క్ పూర్తి చేసే వరకు ఆటల కెళ్ళనివ్వవు"- అంటూ బుంగ మూతి పెట్టారిద్ద రూనూ.

"దాని చదువు గురించి స్కూలు కెళ్ళి కనుక్కున్నాను. అది చెప్పిన పాఠాలు అ ర్ధ ం చేసుకుని టక్కున ప్రశ్నకు సమాధానం చెప్పేస్తోందిట, హోంవర్క్ కూడా అక్కడే చేసుకుంటోందిట, ఆటలు అయ్యాక వస్తోంది. మార్కులు కూడా అందరికంటే ఎక్కువ వస్తున్నా యట. అలాగే మీరు కూడా చేస్తే, ఇంటికి రాగానే టిఫిను తిని ఆటలకి వెళ్ళి పోవ చ్చు హాయిగా" - అని బుజ్జగిస్తూ చెప్పింది పిల్లలిద్దరికీ.

మా టీచర్లు మాకు అర్ధమయ్యేలా చెప్పరు. ఏద యినా అడు గుతే విసుక్కుం టారు. ఇంటి ద గ్గ ర చేసుకురమ్మని చాలా హోంవర్క్





ఇచ్చే స్తారు. సరిగా చెయ్యక పోతే కొడతారు కూ డానూ"... అని ఏడుపు మొహా లతో పనికా నిచ్చి ఆడుకోవ టానికి బైటకు బయలుదేరారు.

ఇంతలో ఇటు పక్క నున్న వాళ్ల ఇంట్లోంచి పిల్లల ఏడుపు వినిపించాయి. ఏమిటా అని చటుక్కున పక్కింటికి వెళ్ళింది. ఆ తల్లి పిల్లల్ని ఇష్టం వచ్చిన చోటల్లా కొడుతుంది.

"ఏమయింది. కాత్యాయినీ...? ఎందుకలా కొడుతున్నావు. అంతలా కొడితే ఆ పసిపిల్లలు ఏమయిపోతారు?
అరె! వంటి మీద ఈ నెత్తురు చారిక లేంటి? ఇలా రండమ్మా మా ఇంటికి, అమ్మని కాసేపు విశ్రాంతిగా ఉండనివ్వండి"- అంటూ పిల్లల్ని తన ఇంట్లోకి తీసుకువచ్చింది.

తడిబట్టతో వాళ్ళ వళ్ళంతా తుడిచి పౌడరు ఆయింట్ మెంటురాసి తినడానికి ఇచ్చి వాళ్ళను అక్కున చేర్చుకుంది. ఆ పిల్లలు వెక్కి వెక్కి ఏడుస్తూ" హోంవర్క్ చెప్పమంటే నాన్న వచ్చాక చెపుతారులే అంది. ఆయన వచ్చేసరికి మాకు నిద్ర వస్తుందమ్మా..." అని అన్నాము. అందుకని ఇలా కొట్టింది. గోళ్ళతో గిరేసింది కూడానూ. అంటూ ఆకలి మీదున్న వాళ్ళిద్దరూ ఆవురావురు మంటూ ఇచ్చిన టిఫిను కాస్తా తిన్నారు.

"ఏమయింది. కాత్యాయినీ...? ఎందుకలా కొడుతున్నావు. అంతలా కొడితే ఆ పసిపిల్లలు ఏమయిపోతారు? అరె! వంటి మీద ఈ నెత్తురు చారిక లేంటి? ఇలా రండమ్మా మా ఇంటికి, అమ్మని కాసేపు విశ్రాంతిగా ఉండనివ్వండి"- అంటూ పిల్లల్ని తన ఇంట్లోకి తీసుకువచ్చింది. తడిబట్టతో వాళ్ళ వళ్ళంతా తుడిచి పౌడరు ఆయింట్ మెంటురాసి తినడానికి ఇచ్చి వాళ్ళను అక్కున చేర్చుకుంది. ఆ పిల్లలు వెక్కి వెక్కి ఏడుస్తూ" హోంవర్క్ చెప్పమంటే నాన్న వచ్చాక చెపుతారులే అంది.

"మా అమ్మ రోజు బిస్కెట్లు. పాలే ఇస్తుంది. మాకు అన్ని రకాలూ తినాలనిపిస్తుంది. కానీ తను అలసిపోతానంటూ ఏమీ చెయ్యదు. బజారు సరుకులు తినమంటుంది. అవి రుచిగా ఉండవు అంటే కొడుతుంది."
ఎప్పుడయినా మా అమ్మతో బజారు వెడితే తనతో బాటూ మేము నడుస్తాము కదా! అయినా సరే తను అలిసిపోయానంటూ పడుకుని మమ్మల్ని కాళ్ళు వత్తమంటుంది. మరి మాకు కాళ్ళు నొప్పి పుడతాయి కదా, ఆంటీ! మీలాగా మమ్మల్ని కూడా బాగా చూడమని మా అమ్మకు చెపుతారా"...? అంటూ పిల్లలిద్దరూ బతిమాలారు.

"నిజమేనమ్మా.. ఆ ఆంటీ వీళ్ళను అస్తమానూ కొడుతూ తిడుతూ ఉంటుంది"... అని అన్నారు. తన పిల్లలు "అలాగే చెపుతాను, మీ అమ్మకి చిరాగ్గా ఉన్నపుడు ఆమెని విసిగించకుండా మా ఇంటికి వచ్చి మా .పిల్లలతో బాటూ చదువుకోండి. అమ్మకి విశ్రాంతి నిస్తూ మీ పనులు మీరు చేసుకుంటూ, అమ్మ చేసే పనుల్లో సాయం చేస్తే మీ అమ్మ మిమ్మల్ని బాగా చూసుకుంటుంది"- అని నచ్చచెప్పి పుస్తకాలు తెచ్చుకోమని చదివించింది, కాత్యాయనిది అదోరకం మనస్తత్వం, చాలా అందంగా ఉంటుంది. బాగానే చదువుకుంది, చిన్నప్పటి నుండీ సినిమాల మీద మోజు ఎక్కువ అయినందున, తనో సినిమా తారనయిపోయి హాయిగా పెద్దపేరు తెచ్చుకుని కార్లలో తిరుగుతూంటే, అందరూ తనని ఆరాధిస్తూ పొగుడుతూ ఉండేవారని కలలు కంది.

బహుకుటుంబీకుడయిన ఆమె తండ్రి పిల్లల్ని మటుకు బాగా చది వించి క్రమశిక్షణలో పెంచి, తన కున్నంత దానిలో మంచి సంబం ధాలే తెచ్చి పిల్లలకు పెళ్ళిళ్ళు చేసాడు. అక్కడికీ ఆమె భర్త మంచి ఉద్యోగమే చేస్తున్నాడు. కారూ వగైరాలన్నీ ఉన్నాయి. ఇంట్లో ఉన్నంత సేపూ వంటలో ఆమెకి సహాయం చేస్తూ పిల్లల్ని చదివించు కుంటూ బాగా చూసుకుంటాడు. అతను ఆఫీసు పనిపై వేరే ప్రదేశా నికి వెడితే మటుకు పిల్లలకీ తిప్పలు తప్పవు.

చిన్నప్పటి కోరిక మనసులో నాటుకుపోయి మొక్కలాత్రుంచి వేయ బడకుండా వృక్షంలా పెరుగుతున్నందున, కాత్యాయని జీవితాన్ని తలుచుకుంటే ఉన్నమతి కాస్తా పోతుంది. ఆయన వచ్చే లోగా వంట పని పూర్తి చేసుకుంటే పిల్లల్ని తీసుకుని బజారుకు వెళ్ళి వాళ్ళకి కావాల్సినవి కొనవచ్చు అనుకుంటూ తన పని పూర్తి చేసు కుని ఆటలు కెళ్ళిన పిల్లలు ఇంటికి రాగానే వాళ్ళను రెడీ చేసి భర్త రాగానే అందరూ కలసి బజారు కెళ్ళారు.

"నాన్నా.. నాకో డబ్బులు దాచుకునే బొమ్మని కొని ఇస్తావా? అని అడిగింది పాప.

"ఎందుకమ్మా....? ఆడబ్బులతో ఏం చేస్తావు? మేము మీకు కావాల్సినవి కొంటూనే వున్నాముగా...? అని అంటే. అదికాదు నాన్నా నాకెవరయినా ఇచ్చినవి అందులో దాచుకుని కళ్ళు లేని వాళ్ళకు ఇస్తే వాళ్ళు కళ్లు బాగు చేయించు కుని మనలాగా అన్నీ చూడగలు గుతారు"- అని అంది.

పాప సునిసితమైన ఉదార స్వభావ ఆలోచనకు ఇద్దరూ ఆశ్చర్యపోతూ ఆమెని ముద్దు లాడారు.

పిల్లలు స్వభావాలు తెలుసుకుని మంచీ చెడ్డలు ఆలోచించుకుని వాళ్ళని నొప్పించకుండా వాళ్ళకి కావాల్సినవి అమర్చి నవ్విస్తూ ఇల్లంతా నవ్వుల పంట తయారు చేసుకోవటం అలవాటైంది.

ఎదుటివారింటి రాణి వాళ్ళు పాపనెత్తుకుని వస్తూ ఉండేది. ఆంటీ మీ ఇంట్లో పిల్లల ఏడుపులేం వినిపించవు, ఎప్పుడూ నవ్వులే వినిపిస్తాయి. మీ ఇంటిని చూసి "హేపీ హోమ్" అని అనుకుంటూ ఉంటాను" అని అంది, పైగా ఆ పక్క వాళ్ళింట్లోంచి ఎప్పుడూ ఏడుపులూ అరుపులే వినిపిస్తుంటే "రోనే కాఫుర్"లో ఉంది.

"పిల్లలు పుట్టిన తరువాత తమనకి ఓర్పు సహనం ఎక్కువగా ఉండాలి. ఆరునెలలు రాగానే కొంత ఊహతెలిసి వాళ్ళకోరికల్ని బయట పెడతారు వాళ్ళ భాషలో, నచ్చిన విధంగా చేస్తే నవ్వుతారు. నచ్చక పోతే ఏడుస్తారు. ఏడుస్తున్నారు కదా అని వాళ్ళు అడిగినవన్నీ చేస్తే పెద్దయ్యాక చెప్పినా వినకుండా పెంకి ఘటాలుగా తయారవుతారు. అలా కాకుండా వాళ్ళ ఊహల్ని గమనిస్తూ మంచీ చెడ్డా నచ్చ చెపుతూ వాళ్ళకి ఇష్టమైనవి ముందుగానే అమరుస్తే ఏడుపు అనేది ఉండదు.

పిల్లలు ఎదురుగుండా భార్య భర్తలు కీచులడుకోవటం వగైరాలు చేస్తే పిల్లలకు లోకువయ్యి నాన్నతో అమ్మ మీద నేరాలు, అమ్మతో నాన్న మీద నేరాలు చెప్పి వాళ్ళ మెప్పు పొంది తమకి కావలసినవి సాధిస్తారు. పిల్లలకావకాశం రాకుండా భార్యభర్తలు జాగ్రత్తగా ఉంటే ఆ ఇల్లు నువ్వు చెప్పినట్లుగా "హేపీ హోమ్" అవటమే కాక నవ్వుల నందనవరం అని పిల్లలు క్రమశిక్షణలో పెరుగుతారు" అని చెప్పింది చిన్నగా.

"అలాగే ఆంటీ... మా పాప పేచీ పెట్టినప్పుడు నాకు అర్థం కాక

చిన్నపిల్లల్లో మూడు నెలల లోపు తల్లిహార్మోన్స్ వల్ల వచ్చే మొటిమలను 'ఇన్‌ఫాంటైల్ అక్నె' అంటారు. చిన్న చిన్న మొటిమలుగా కనిపిస్తాయి. వీరికి టీనేజ్‌లో కూడా ఎక్కువగా మొటిమలు ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉంటాయి.

---

50 సంవత్సరాలు పై బడిన వారిలో కూడా మొటిమలు కనిపిస్తాయి. వీటిని 'సెనెల్ అక్నె' అంటారు. ఇవి ఎక్కువగా నుదుటి పై చిన్నచిన్న పొక్కులుగా కనిపిస్తాయి. డ్రగ్స్, స్టిరాయిడ్స్, హాలోజెన్స్, ఫిట్స్‌కు వాడే మందుల వల్ల కూడా మొటిమలు వస్తాయి. ఈ రకమైన మొటిమలు అకస్మాత్తుగా వీపు, ఛాతీ మీద వస్తాయి. వీటి వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవు.



కొన్నిరకాల రసాయన పరిశ్రమల్లో పనిచేసే వారికి, ఆయిల్ పరిశ్రమల్లో పనిచేసే వారికి మొటిమలు వస్తాయి. వీటిని కెమికల్ అక్నె అంటారు. చిన్నచిన్న పొక్కుగా శరీరంపై, ముఖంపై ఇవి వస్తాయి. ఎక్కువ రోజులు పనిచేసే వారిలో మచ్చలు కూడా వస్తాయి.

జాగ్రత్తలు

మొటిమలు రావడం సహజమే అయినా వాటి తీవ్రతను గుర్తించి జాగ్రత్తలు తీసుకోవాలి.

1. జిడ్డు చర్మం ఉన్నవారు సీజన్స్ మారినప్పుడు సబ్బులు, ఫేస్ వాష్‌ల వాడకంలో శ్రద్ధ వహించాలి.
2. మొటిమలను గోళ్ళతో గిల్లడం, ఎక్కువగా కెమికల్స్, లోషనన్స్‌ను వాడవద్దు.
3. మానసిక ఒత్తిడి కారణంగా మొటిమలు వచ్చేవారు ఒత్తడి తగ్గించుకోవడానికి యోగా, మానసిక వైద్యుడి సలహాలు పాటించాలి.
4. హార్మోన్స్ కారణంగా మొటిమలు వచ్చే వారు వైద్యపరీక్షలు చేయించుకుని హార్మోన్స్ క్రమబద్ధీకరణకు మందులు వాడాలి. మాయిశ్చరైజర్ లోషన్స్, సన్‌స్క్రీన్ లోషన్స్ వాడే ముందు తమ చర్మం పొడి చర్మమో, జిడ్డు చర్మమో తెలుసుకుని లోషన్స్ వాడాలి.



డా॥ బి. హరిణి,
డెర్మటాలజిస్ట్
చల్లా హాస్పిటల్,
ఫోన్: 9989019626

# మొటిమలు - జాగ్రత్తలు

చికిత్స

వయస్సుతో పాటు వచ్చి తగ్గిపోయే మొటిమలకు ఎక్కువగా ఎలాంటి చికిత్స అవసరం లేదు. అయితే మొటిమల తీవ్రత ఎక్కువగా ఉంటే విటమిన్ 'ఎ' డెరివేటివ్స్ ఉన్న క్రీమ్స్‌ను చాలా జాగ్రత్తగా డాక్టర్ సలహా మేరకు వాడాలి. ఈ లోషన్స్ వాడినప్పుడు ఎండ తగల వద్దు. కేవలం రాత్రివేళ మాత్రమే వీటిని ఉపయోగించాలి. యాంటిబయాటిక్స్ క్రీమ్స్ మొటిమలు ఎక్కువగా ఉన్నప్పుడు మాత్రమే వాడాలి. డాక్టర్ సలహా మేరకు కొద్ది రోజులు యాంటిబయాటిక్స్ టాబ్లెట్స్ ఉపయోగించి ఆ తరువాత లోషన్స్‌తో పూర్తిగా మొటిమల నుంచి ఉపశమనం పొందవచ్చు.

## స్కిన్‌కేర్ సలహాలు

చర్మ సంరక్షణకు సంబంధించిన సందేహాలు 'స్కిన్‌కేర్' శీర్షికకు పంపండి. డాక్టర్ హరిణి సలహాలిస్తారు.

---

విసుగు పుట్టి కొడుతూ ఉంటాను. ఇక నుండీ మీరు చెప్పినట్లే చేస్తాను"- అంటూ తన ఇంటికి వెళ్ళింది.

కొంతకాలానికి విధి వక్రించటంతో అందాలరాశి లాంటి పాపకు అనారోగ్యం మొదలయింది. ట్రీట్‌మెంట్ జరుగుతూ ఉండగానే హఠాత్తుగా కన్ను మూసింది. ఈ సంఘటనకి కాలనీ వాసులు స్కూలు టీచర్లూ అందరూ పిల్లని మర్చిపోలేక తల్లడిల్లారు.

"అమ్మా... చెల్లి ఎందుకు చనిపోయిందమ్మా.....? మేం ఎవరితో ఆడుకోవాలి? మాకు చెల్లిని లేకుండా చేసాడెందుకూ... దేవుడు" అని ఏడ్చేవారు. తను గర్భశోకంతో కృశించి పోతూ భర్తనీ పిల్లల్నీ పట్టుకుని బావురు మని ఏడ్చేది.

"నువ్వు అలా ఏడుస్తూ ఉంటే మేము స్కూలుకు వెళ్ళకుండా నీ దగ్గరే ఉంటాము. ఆటలక్కూడా వెళ్ళము" అలా అంటున్న పిల్లల్ని చూసి వాళ్లక చెల్లెలు లేని లోటు తీర్చలెను, కనీసం బాధని దిగమింగుకుని వాళ్ళ పక్కింటి వెళ్ళు సరే అని ఒప్పుకున్నాక దిగాలు మొహాలతో వెళ్ళేవారు.

"పరిమళా.... నేను ఆఫీసుకూ, పిల్లలు స్కూలుకూ వెళ్ళి పోతే నువ్వు ఇంట్లో ఒంటరిగా ఉండి పాపజ్ఞాపకాలతో మరీ కృశించిపోతున్నావు. నువ్వు తింటున్నావో లేదో కూడా మాకు తెలియదు, ఎలాగూ డిగ్రీ చదివావు, ఏదయినా ఉద్యోగంలో చేరితే నీకు కొంత కాలక్షేపం అవుతుంది. లేకుంటే మన పిల్లల స్కూలులోనే వాళ్ళతో బాటూ.... నువ్వూ కలసి రావచ్చు. అలా చేస్తే నాకూ పిల్లలకూ కూడా కొంత ధైర్యం వస్తుంది" అని నచ్చ చెప్పి, ఆ స్కూలు వాళ్ళను బతిమాలి చిన్న ఉద్యోగం ఇప్పించాడు.

తన కోసం కాకపోయిన పిల్లల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని సరే అని ఒప్పుకుంది. పిల్లల స్కూలు ఆఫీసులో జాబు దొరకటం వల్ల వాళ్ళతో బాటు వెళ్ళ వచ్చి వాళ్ళ ఆలనా పాలనా చూసుకుంటోంది. ఎంతయినా మాతృహృదయానికి మఱుపురాని జ్ఞాపకాలు మదిని తొలిచేస్తుంటే, తన నయనాలలోని అశ్రువులు నేలపై పడకుండా పమిటకొంగులో వత్తుకుని, వడిలో పడుకునే పాపని, కొంగులోకి కన్నీటి ధారగా కన్నీటి ధారగా మార్చిన భగవంతుని లీలలు తలుచుకుంటూ గడుపుతోంది.

హృదయం ద్రవించగా పై అరలో ఉన్న పాపగౌన్లు తీసుకుని ఆర్తితో తన హృదయానికి హత్తుకుని పాపని ఎత్తుకున్నట్లుగా భ్రమిస్తూ, గత స్మృతులు మనసును ఆషాఢ మేఘాల్లా కమ్మేస్తుంటే, నెమ్మదిగా వాటి నుండి తొలగి , కొత్త గౌన్లను ఒక్కసారి గట్టిగా వాసన పీల్చి, పాపకోరిక తీర్చిన భావంతో అన్నీ అక్కడే భారంగా నిట్టూర్చి తిరిగి తన పనులలో నిమగ్నమయింది పరిమళ.